నేటి దినపత్రిక
18వ
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,29 సెప్టెంబర్ 2024

సూర్య వార్తకు స్పందన
అనర్హులకు ఉద్యోగాలపై కలెక్టర్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం

నరసాపురం,మేజర్న్యూస్ : సూర్య దినపత్రికలో శనివారం వెలువడిన ఇద్దరు అనర్హులకు వీఆర్ఏ ఉద్యోగాలు, నర్సాపురం తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులు తారుమారు, ప్రభుత్వ నిబంధనలకు పాతర అనే శీర్షికన వెలువడింది. మండలంలోని చిట్టవరం, వేముల దీవి గ్రామాల్లో అనర్హులకు వీఆర్ఏ ఉద్యోగాలుఇచ్చారు. గతంలో ఉండే సర్వీస్ రికార్డులను తారుమారు చేసి ఈ కార్యాలయంలో పనిచేసిన ఒక డిప్యూటీ తాసిల్దార్ కీలక పాత్ర పోషించి పెద్ద ఎత్తున ముడుపులు తీసుకుని నిబంధనలకు తూట్లు పొడిచి అనర్హులకు ఉద్యోగాలు ఇచ్చారు.అవకతవకలు బయటకు రావాలంటే దీనితో సంబంధం లేని వ్యక్తులతో విచారణ జరిపి పూర్తి వివరాలు సేకరించాలి. ఆ రెండు కుటుంబాల వ్యక్తుల అభిప్రాయాలను తీసుకుని లోతుగా విచారణ జరపాలి.ఈవార్తపై స్పందించిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విచారణ జరపాలని తాసిల్దార్ రాజరాజేశ్వరి ని ఆదేశించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ తాను ఇటీవల నర్సాపురం బదిలీపై వచ్చానని ఈ విషయాలు తనకు ఏమీ తెలియదన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ జరిపి నివేదిక అందజేస్తామన్నారు.

నిరుపేదలకు ఇళ్ళు నిర్మించడమే కూటమి లక్ష్యం

టీ.నర్సాపురం, మేజర్న్యూస్: ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మాజీ ఎంపీపీ శీలం వెంకటేశ్వరరావు,మాజీ జడ్పిటిసి సభ్యులు నల్లూరి చలపతిరావు అన్నారు. శనివారం మండలంలో టి.నర్సాపురంతోపాటు వెలకపాడు,రాజు పోతేపల్లి బొర్రంపాలెం, బండి వారి గూడెం,ఏపీగుంట గ్రామపంచాయతీలో మన ఇల్లు మన గౌరవం అనే గ్రామసభ కార్యక్రమం నిర్వహించారు. పలుచోట్ల నిర్వహించిన గ్రామసభ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు,గ్రామ సర్పంచ్ల తోపాటు నాయకులు పాల్గొన్నారు.

వేగవంతంగా రెవిన్యూ కోర్టు కేసుల పరిష్కారం

- ఫ్రీ హెూల్డ్ ల్యాండ్ కింద ఇచ్చిన భూములను వెరిఫికేషన్ చేయాలి

ఏలూరు,మేజర్న్యూస్ : జిల్లాలో రెవిన్యూ పరంగా కోర్టు కేసులను తక్షణ పరిష్కారానికి రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రెవిన్యూ డివిజనల్ అదికారులు, మండల తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లతో రెవిన్యూకు సంబంధించి పెండింగ్ కోర్టు కేసులు, ఫ్రీ హెూల్డ్ ల్యాండ్, ఇటీవలవచ్చిన వరద నష్టానికి సంబంధించిన అంశాలపై సమీక్షించారు.అదే విధంగా జిల్లాలో ఫ్రీ హెూల్డ్ ల్యాండ్ కింద ఇచ్చిన భూములను వెరిఫికేషన్ చేసి నివేదికను సమర్పించాలన్నారు.ఇటీవల జిల్లాలో వరదలు కారణంగా నష్టానికి సంబంధించి పూర్తి నివేదికను త్వరితగతిన కలెక్టరేట్ కు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు, వరదలు కారణంగా జిల్లా రెవిన్యూ యంత్రాంగం చిత్తశుద్ధితో రేయి, పగలు విధులు నిర్వహించారని మరి ముఖ్యంగా ఏలూరు ఆర్డివో ఎన్ఎస్ కెఖాజావలి వారి పరిధిలోని కైకలూరు,కొల్లేరులో వచ్చిన వరద, అలాగే నూజివీడు ఆర్డివో వై.భవానీశంకరి నూజివిడు వరదను ఎదుర్కొనడంలో వీరి ఇరువురు మంచి పనితీరును కనబరిచారన్నారు. వరదల సహాయకచర్యల్లో రెవిన్యూ యంత్రాంగంతోపాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ఇతర శాఖల అధికారులు, సిబ్బందిని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రత్యేకంగా అభినందించారు.సమావేశంలో డిఆర్ఓ డి.పుష్పమణి,కలెక్టరేట్ వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.

గృహాలు నిర్మించుకొని సొంత ఇంటి కల నెరవేర్చుకోవాలి

- జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం,మేజర్న్యూస్: ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో గృహాలు నిర్మించుకుని సొంతఇంటికలను నెరవేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.'మన ఇళ్లు-మన గౌరవం' కార్యక్రమంలో భాగంగా భీమవరం పట్టణంలోని విస్సా కొడేరు లేఅవుట్లో గృహ నిర్మాణ లబ్దిదారులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా భావిస్తున్న నేపథ్యంలో "గృహ నిర్మాణ లబ్దిదారులకు అధికారులు అవగాహన కల్పించారు".సందర్భంగాజిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ గృహనిర్మాణ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు గృహాలు నిర్మించుకోవాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 2,558 ఇళ్లు రూఫ్, లెంటిల్ స్థాయిలో ఉన్నాయని డిసెంబర్ 2024 చివరి నాటికి లబ్దిదారులు పూర్తి చేయాలన్నారు.

అలాగే వివిధ దశలలో ఉన్న 18,097 ఇళ్లను మార్చి 2025 నాటికి పూర్తి చేయాలన్నారు. తదుపరి కేంద్రం నుంచి వచ్చే నిధులు ఆగిపోతాయన్నారు. మార్చి 2025 తరువాత యూనిట్ ధర పెంచటం కానీ, బిల్లులు చెల్లించటం వంటివి కేంద్రం నుంచి నిలిచిపోతాయన్నారు. నిర్మాణములో ఉన్న ప్రతి ఇంటికి లబ్దిదారుల అవసరము మేరకు స్వయం సహాయక సంఘాల ద్వారా అదనపు రుణం మంజూరు చేసి, ఇంటి నిర్మాణం త్వరగా పూర్తిచేసుకోవడానికి సహకారము అందిస్తామన్నారు. లబ్దిదారులకు మంజూరైన ప్రతి ఇంటిని మార్చి 2025 లోపుగా పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రతి మండలానికి ఒక ప్రత్యేక అధికారిని, అలానే ప్రతి లేఅవుట్ నకు ఒక లేఅవుట్ప్రత్యేకఅధికారిని,ప్రతి సచివాలయమ ంనకు ఒక సచివాలయ ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేశామన్నారు. నియమితులైన ప్రత్యేక అధికారులు గృహ నిర్మాణములపై పర్యవేక్షిస్తారన్నారు. గృహ నిర్మాణాలకు కావలసిన సిమెంట్, ఇసుక, ఇనుము మొదలగు వాటిని లబ్దిదారులకు అందుబాటులో ఉంచామ న్నారు. బిల్లులు చెల్లించుటలో ఎలాంటి అలసత్వము లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సకాలము లో బిల్లులు చెల్లింపులు జరుగుతా యన్నారు.భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ లబ్ధిదారులకు గృహాలు ఏర్పాటు చేసివారుసంతోషంగా ఉండేలా చూడాలనేదే ప్రభుత్వ ధ్యేయమన్నారు .లబ్ధిదారులు ప్రభుత్వ సహాయాన్ని వినియోగించుకొని త్వరితగతిన ఇళ్ల నిర్మాణాల ను పూర్తి చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు అనేది ఒక కల అని, ఇంతవరకు నిర్మాణాన్ని ప్రారంభించనీ వారు మార్చిలోపు పూర్తి చేసుకుంటే ప్రయోజనం ఉంటుందని, లేనిపక్షంలో నిధులు మంజూరు నిలుపుదల చేస్తారని తెలిపారు. ఏప్రిల్ నుండి హౌసింగ్ 2.0 ప్రారంభమవుతుం దన్నారు.ఈ కార్యక్రమానికి గృహ నిర్మాణ శాఖఈఈ బి.వెంకట రమణ,ఏఈ సాంబశివరావు, భీమవరం మున్సిపల్ కమిషనర్రామ చంద్ర రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్త్రినాథరావు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కే.నాగే శ్వరరావు, తాహసిల్దార్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

టి.నర్సాపురం,మేజర్న్యూస్: మన ఇల్లు -మనగౌరవంలో భాగంగా శనివారం టీ.నర్సాపురంలో గ్రామసభ జరిగింది. ఈ సభలో బిజెపిజిల్లా నాయకులు చాట్రాతి యుగంధర్ మాట్లాడుతూ గ్రామాల్లో పెండింగ్లోఉన్నఇళ్లనిర్మాణం ప్రారంభించారని,తక్షణమే పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంపట్ల అధికారులు తక్షణమే స్పందించాలన్నారు .ప్రజలు కూటమికి అధికారం ఇచ్చారని వారి న్యాయం చేసేందుకు నిరంతరం శ్రమిస్తామన్నారు. ఇళ్లుపూర్తి చేసిన వారికి బిల్లులు కూడా సకాలంలో ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ గ్రామ సభలో టీ.నరసాపురంలోని హిందూ స్మశానవాటికను అభివృద్ధి పరచాలని, అక్కడ షెడ్డు మంచినీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు వినతిపత్రం ఇచ్చారు. సరైన కారణం లేకుండా విధులను తొలగించిన ఆశవర్కర్ లక్ష్మి మంగను తిరిగి తీసుకోవాలని గండిగూడెం గ్రామ ప్రజలు ఆశ వర్కర్ల యూనియన్ వేరువేరుగా వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పాలేటీ సత్యనారాయణ సిహెచ్ నవీన్ సర్పంచ్ సునంద ఎండిఓ మంగకుమారిసెక్రెటరీలక్ష్మీనారాయణహౌసింగ్పాల్గొన్నారు.

ఏపీఐఐసీ చైర్మన్ రామరాజుకు 'దాసరి' అభినందనలు

భీమవరం,మేజర్ న్యూస్: జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం చినఅమిరం లో శనివారం ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్(ఏపీఐఐసి)గా నియమితులైన ఉండి మాజీ ఎమ్ ఏల్ ఏ,పశ్చిమ గోదావరి టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు ని మర్యాద పూర్వకంగాకలసిశాలువాకప్పిపూలబోకే తోఅభినందించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి,భీమవరం పరిశీలీకులు దాసరిఆంజనేయులు.భీమవరంపార్టీనాయకులు కోళ్ల నాగేశ్వరావు, ఎద్దుయేసుపాదం, కేసీతారామామ్, భూషణం, పవన్ తదితరులు ఈ సందర్భంగా పాల్గొన్నారు. దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో అంకితభావంతో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి ఉన్నత అవకాశాలు లభిస్తాయని, దానికి ఉదాహరణ మంతెన రామరాజు కి లభించిన ఉన్నతమైన పదవే నని అన్నారు.

బోల్తా పడిన ట్రాక్టర్ : తృటిలో తప్పిన పెను ప్రమాదం

టీ.నర్సాపురం,మేజర్ న్యూస్: బొర్రంపాలెం గ్రామంలో శనివారం కలపలోడుతో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో పెను ప్రమాదం తప్పింది. ప్రధాని రహదారిపై ఏర్పడిన పెద్ద పెద్ద గోతుల వలన లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఒక్కసారిగా బోల్తా పడింది.ప్రయాణికులు, స్థానికులు భయానికి గురవ డం,ఆ సమయంలో ఎప్పుడు రద్దీగా బొర్రంపాలెం రహదారి ఆ సమయంలో ఎవరూ లేకపోవడం పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు అన్నారు. ఎవరికి ఏమి గాయాలు కాకపోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై ఏర్పడిన గోతులను పూడ్చాలని గ్రామస్తులు మొరపెట్టుకున్నారు.

నేటి విద్యార్థులే రేపటి భావి భారత ఉత్తమ పౌరులు

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డా. నిమ్మల రామానాయుడు

పాలకొల్లు,మేజర్న్యూస్ : శ్రీ ఏఎస్యన్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఫ్రెషర్స్ డేవేడుకల్లో పాల్గొని, మంత్రి రామానాయుడు విద్యార్థిని, విద్యార్థులకు ఫ్రెషర్స్డే శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా సరస్వతీ దేవి, కళాశాలదాతఅద్దేపల్లి సత్యనారాయణమూర్తి విగ్రహాలకు పూలమాల వేసి మంత్రి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి మంత్రి రామానాయుడు మాట్లాడుతూ యువత ఉన్నత చదువులు చదివి దేశానికి,రాష్ట్రానికి మంచి సేవలు అందించాలన్నారు. ఒకప్పుడు చదువును కొనే వాళ్ళమని,ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం పుణ్యమా అనిఉచితంగా చదువు కుంటున్నామన్నారు. కార్పొరేటు కళాశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తుందని ప్రతియువత సద్వినియోగం చేసుకోవాలన్నారు.కళాశాలలో చదువుకునే భాగ్యం అద్దేపల్లి సత్యనారాయణమూర్తి ముందు చూపుతో తన ఆస్తిని అమ్మి కళాశాలలు స్థాపించి వేలాదిమందికియువతకువిద్యను అందించారన్నారు. ఏపీజే అబ్దుల్ కలామ్, డాక్టరు బి.ఆర్. అంబేద్కర్, అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ కడు పేదరికంలో చదివి దేశానికే ఆదర్శనీయులు అయ్యారన్నారు.రాష్ట్రంలో ఏప్రాంతానికి వెళ్ళినా మిమ్మల్ని ఎన్నుకున్న పాలకొల్లు నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు చెప్పండి అనిఅంటున్నారని, ఈఘనత మీదేనని మంత్రిఅన్నారు. ఈకార్యక్రమంలో కళాశాలప్రిన్సిపాల్ టి.రాజరాజేశ్వరి,తమ్మిశెట్టి కృష్ణ,కె.భద్రాచలం డాక్టర్. యామిని, యం.రామకృష్ణ ,శ్రీనివాస్, బి.దగ్గర.విజయలక్ష్మిఅధ్యాపకులు,నాయకులు జీవి,పేచ్చెట్టి బాబు,పట్టణ సీఐ రజనికుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు,విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు ప్రభుత్వ 100 రోజులు పాలన వైఫల్యం

- లడ్డూ వివాదం నిజం నిగ్గు తేల్చాలంటే సిఐడికి అప్పజెప్పాలి

కైకలూరు,మేజర్ న్యూస్: రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు,పార్లమెంట్ సమన్వయం కర్త కారుమూరి సునీల్ కుమార్ వైసీపీ నాయకులు బివి రావుతో కలిసి స్థానిక శ్రీ మీసాల వెంకటేశ్వర స్వామి వారి ఆలయము నందు స్వామివారికి ప్రత్యేకమైన పూజా కార్యక్రమాలు జరిపించి గోవింద నామ స్మరణ నడుమ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరు సంతోషంగా ఆనందంగా ఉండాలని స్వామివారికి నమస్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వంటి ఉన్నత స్థాయిలో ఉన్న చంద్రబాబు తిరుమల ప్రాముఖ్యతను అగౌరపరిచే విధంగా శ్రీవారి లడ్డు ప్రసాదంలో పంది కొవ్వు కలిసిందని మాట్లాడటం ప్రపంచంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయని అన్నారు. వీరి ప్రభుత్వంలో జరిగిన వంద రోజులు పనితీరును దాటవేస్తూ కుటిల రాజకీయ తత్వంతో జగన్ మీద లేని పోనీ అబండాలు వేస్తున్నారని, నిజం నిగ్గు తేడాలంటే ఈ చర్యలను సిఐడికి గాని లేక సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి గాని విచారణ అప్పచెప్పి దోషులను శిక్షించాలని ఇది ప్రధాన డిమాండ్ అని తెలిపారు. కారుమూరి సునీల్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు తమ వంద రోజుల పాలన గురించి ఎక్కడ ప్రజలు నుంచి ప్రతిఘటన ఎదురవుతుందో అని వక్రబుద్ధితో జగన్ మీద నిందలు వేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన వైసిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

తిరుమల లడ్డు అపవిత్రం చేసిన ఘనత జగన్దే

- పౌష్టికాహార మహోత్సవాలలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ : వందరోజుల ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధిని చూస్తే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామనే భావన అందరిలో కలుగుతుందని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక వికర్స్కాలనీనాన్నకళ్యాణ మండపంలో మహిళా శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరిగిన సామూహిక శ్రీమంతం, పౌష్టికాహార పంపిణీ, మిషన్ వాత్సల్య పథకం ద్వారా లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల కూటమి ప్రభుత్వం ఏర్పడే నాటికి ఖాళీ ఖజానాతో పాలన మొదలు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన చంద్రబాబు తన అనుభవాన్ని అంతా జోడించి సకాలంలో జీతాలు చెల్లించడంతోపాటు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే దిశగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. పవిత్రమైన తిరుమల లడ్డు ప్రసాదాన్ని సైతం కల్తీ చేసిన ఘనత జగన్కి దక్కుతుందన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టిక ఆహారాలతో పాటు బాలింతలకు, చిన్నారులకు ఆయనసొంత నిధులు 30వేల రూపాయలు వెచ్చించి వివిధ రకాల పౌష్టికాహారం బొలిశెట్టి శ్రీనివాస్ అందజేశారు. మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వ నిధులు4,వేలరూపాయలుచొప్పున అందజేశారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి ఇన్చార్జ్ఈతకోటతాతాజీ, మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, కూటమి నాయకులు అడబాలనారాయణమూర్తి,పాలూరి వెంకటేశ్వర రావు, పట్నాల రాంపండు, పుల్లా బాబి, గుండుమోగుల సురేష్, పైబోయిన వెంకటరామయ్య, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

మంత్రి రామానాయుడుతో ఎపిఐఐసి చైర్మన్ రామరాజు భేటీ

పాలకొల్లు,మేజర్ న్యూస్: పాలకొల్లు లోని కార్యాలయంలో రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును ఏపీఐఐసీ చైర్మన్గా నియమింపబడిన ఉండి మాజీ ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షుడుమంతెన రామరాజు(కలవపూడి రాంబాబు) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రామరాజును మంత్రి రామానాయుడు శాలువ కప్పి పుష్పగుచ్చం అందించి అభినందించారు.

లబ్ధిదారులు గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

-ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్ : నియోజకవర్గంలో లబ్ధిదారులు తమ గృహాలను వేగంగా నిర్మించుకోవాలని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. శనివారం మండలంలోని సారవ గ్రామం, నర్సాపురం మండల కార్యాలయంలలో గృహనిర్మాణశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన, అవగాహన సమావేశానికి ఎమ్మెల్యే నాయకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇళ్ళు నిర్మించుకునే లబ్ధిదారులు, తమ ఇళ్లను వచ్చే సంవత్సరం మార్చి నెల ఆఖరు నాటికి పూర్తి చేసుకువాలని అన్నారు. గృహ నిర్మాణ శాఖ వారు అందించే సహకారం కాకుండా, డ్వాక్రా సంఘాల సభ్యులకు మెప్మా వారు డ్వాక్రా సభ్యులకు అతి తక్కువకు స్త్రీ నిధిపథకం ద్వారా అందించే ఆర్థిక సహకారన్ని కూడా వినియోగించు కోవాలని అన్నారు. కాలనీలలో మట్టి పూడిక పనులను ప్రభుత్వం చేపట్టే ప్రక్రియను కూడా పరిశీలన చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సారవ గ్రామ సర్పంచ్ కైల లావణ్య, ఎంపీడీవో వీరభద్రరావు, గృహ నిర్మాణశాఖ డి.ఇ.పి.వెంకటేశ్వరరావు, రూరల్ ఏ.ఇ.రవీంద్ర, అర్బన్ ఏ. ఇ.నరేష్, టిడిపి నర్సాపురం మండల అధ్యక్షులు వాతాడి ఉమ, వలవల నాని,కోటిపల్లి వెంకటేశ్వరరావు, సర్పంచ్ తిరుమాని వెంకటరాజు,గన్నాబత్తులదుర్గాప్రసాద్,గంటా కృష్ణ,కడలి పెద్దిరాజు, కైల సతీష్ మరియు జనసేన, టిడిపి,బిజెపినాయకులు పాల్గొన్నారు.

మోడల్ పట్టణంగా నూజివీడు

- పారిశుద్ధ్య పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : మంత్రి పార్థసారథి

నూజివీడు,మేజర్ న్యూస్: నూజివీడు పట్టణాన్ని సుందరీకరణలో మోడల్ పట్టణంగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు పట్టణ శుద్ధీకరణకు నగర వీధులు పరిశుభ్రత కోసం రూ.32 లక్షలుతో ఎసిఈ కంపెనీ క్రేన్ కొనుగోలు చేసిన క్రెన్ ను మంత్రి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్, సిబ్బందితో మంత్రి సమీక్షించారు. పట్టణంలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనులను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. రోడ్లపై ఎక్కడా చెత్త లేకుండా ఉదయమే పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేయాలన్నారు. డ్రైన్లలో పూడిక తీసి,మురుగునీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. దోమల నిర్మూలనకు ఎప్పటికప్పుడు పాగింగ్ చేయాలన్నారు. ఇక నుండైనా అందరూ కలిసి అంకితభావంతో పట్టణ అభివృద్ధి కోసం పని చేయాలని ఆదేశించారు. శానిటేషన్ ఇన్స్పెక్టర్,శానిటేషన్ మెస్ట్రీలపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని దాన్ని సరిజేసుకొని నిబద్ధతతో పనిచేయాలని, లేని పక్షములో చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. పట్టణంలో శానిటేషన్ విషయంలో ఏమాత్రంఅలసత్యంచేసిన ఉపేక్షించేదన్నారు.మున్సిపల్ సిబ్బంది,ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుకొని నిబద్ధతతో పని చేసి పట్టణఅభివృద్ధికి పట్టణ సుందరీకరణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిదులు, కౌన్సిలర్లు, తెలుగుదేశం నాయకులు, సి ,ఎచ్, దుర్గాప్రసాద్,పి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

ఏలూరు,మేజర్‌న్యూస్: రాష్ట్ర జెఏసి సమావేశంలో ఉద్యోగుల బకాయిలు,12వ పిఆర్‌సి ని త్వరితగతిన ఇప్పించాలని ఈలోగా ఇంటరీమ్ రిలీఫ్ ఐఆర్‌ని ప్రకటింపజేయాలని, సరెండర్ లీవ్స్‌ని ఇప్పించాలని రాష్ట్ర జెఏసి వైస్ చైర్మన్ ,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జెఏసి చైర్మన్‌చోడగిరి శ్రీనివాస్ కోరారు. విజయవాడలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిపిఎఫ్ ఎపిజిఎల్ఐ లోన్స్..ఫైనల్ పేమెంట్స్ ఇప్పించాలని 150 నెలల డిఎను క్రెడిట్ చేయాలని పెన్షనర్లు కు అడిషనల్ క్వాంటమ్ ఆఫ్ పెన్షన్‌ని పెంచాలని సీపీస్ ఉద్యోగుల ఉద్యమంలో పాల్గొన్న జెఏసి నాయకులు.ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులుపై గత ప్రభుత్వం పెట్టిన కేసులను ఎత్తివేయాలని,,డిమాండ్ చేశారు. జెఏసిలో నూతనంగా కో – ఆప్షన్ ద్వారా ఏపిజెఏసి సెక్రటరీ జనరల్ గా ఎన్నికైన యూటీఫ్ రాష్ట్ర ప్రధాన కెఎస్ఎస్ ప్రసాద్ ని, కో. చైర్మన్ గా ఎపిటిఎఫ్ 257 ప్రధాన కార్యదర్శి మంజుల సెక్రెటరీగా ఎపిటిఎ అధ్యక్షుడు కామ్రేడ్ గణపతి రావుల్ని అభినందిస్తూ ఇప్పటి వరకు ఏపీ జె ఏసి సెక్రెటరీ జనరల్‌గా విజయవంతం గా పనిచేసిన రాష్ట్ర ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయ రాజు సేవలను చోడగిరి శ్రీనివాస్ కొనియాడారు.

వివిధ దశల్లో నిలిచిన ఇంటి నిర్మాణాలు చేసుకోవాలి

ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : గత ఐదు సంవత్సరాల్లో వివిధ దశల్లో నిలిచిపోయిన ఇంటి నిర్మాణాలకు బిల్లులు చెల్లించడం జరుగుతుందని ముదినేపల్లి మండల ప్రత్యేక అధికారి పిశ్రీనివాస్ అన్నారు. మండలంలోని వడాలి గ్రామంలో మనఇల్లు–మనగ్రామం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడాలిలో 64 మందిలో ఇద్దరు మాత్రమే ఇంటినిర్మాణాలు చేశారు.62 మందికి ఇంటి నిర్మాణానికి మంజూరైన నిర్మించుకోలేదన్నారు. అటువంటి లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ గ్రామసభలో ఎంపీడీవో పి మల్లేశ్వరి,నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహరావు, పంచాయతీ కార్యదర్శి సంగమయ్య, వీఆర్వో మురళి , ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గిరిజనుల అభివృద్ధికి నిరంతరం కృషి

- ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ వెల్లడి

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:రాష్ట్రంలో ఉన్న గిరిజనుల అభివృద్ధికి నిరంతరం కృషిచేస్తానని ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ వెల్లడించారు. శనివారం జీలుగుమిల్లికి విచ్చేసిన ఆయనకు టిడిపి శ్రేణులు బాణాసంచా కాల్చితూ పూలు జల్లుతూ ఘన స్వాగతంపలికారు. తదనంతరం నాయకులు కార్యకర్తలు ఆయనకు పూలమాలల వేసి సాలువాలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారని ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. తనుకు ఎమ్మెల్యే టికెట్ విషయమై సముచిత స్థానం కల్పిస్తామని చెప్పడంతో తాను వెనక్కి తగ్గేనని దానికి ఫలితంగా ట్రైకార్ చైర్మన్ ఇచ్చి గిరిజనులకు సేవ చేసే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు. తనకిచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రంలోనూ, తన సొంత నియోజకవర్గంలోనూ ఉన్న గిరిజనులను అభివృద్ధి దిశలో తీసుకెళ్తానని వెల్లడించారు. తొలినుంచి తను వెన్నంటే ఉన్న నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉండవల్లి సామ సుందరం, మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి,టిడిపి నాయకులు.ముప్పిడిసురేష్‌రెడ్డి, నాలి శ్రీనివాస్, జాస్తి సత్యనారాయణ, బాసిన రాజబాబు, వనమా వెంకటేశ్వరరావు, వీధి వెంకటేశ్వరరావు,చిర్రి వెంకటేశ్వరరావు,గద్దె సుబ్రహ్మణ్యం, జనసేన మండల అధ్యక్షులుపసుపులేటి రాము, కోలామధు, టిడిపి నాయకులు కార్యకర్తలుజనసేననాయకులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశంలో అన్న క్యాంటీన్‌పై వివాదం

నర్సాపురం,మేజర్‌న్యూస్ : ఇటీవల పట్టణంలో ప్రారంభమైన అన్న క్యాంటీన్‌పై కౌన్సిల్ సమావేశంలో వైసిపి, జనసేన తెలుగుదేశం కౌన్సిలర్ల మధ్య తీవ్రస్థాయి వాగ్వాదం జరిగింది. అన్న క్యాంటీన్ ప్రారంభం రోజు వైసిపి నాయకుల బ్యానర్‌లు చించి వేశారని వారిపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలపాలని పోడియం దగ్గర బైటాయించి నినాదాలు చేశారు. చైర్‌పర్సన్ బర్రె శ్రీవెంకటరమణ అధ్యక్షతన ప్రారంభమైన ఈ సమావేశంలో అన్న క్యాంటీన్ విషయం వివాదంగా మారింది. వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని మాట్లాడుతూ బ్యానర్ల చింపి వేయటం అనే సంస్కృతి మంచిదికాదని, మునుపెన్నడు ఇటువంటి సంఘటనలు జరగలేదని దీనిపై చర్యలు ఏం తీసుకున్నారు చెప్పాలని నిలదీశారు. మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య సమాధానం చెబుతూ తాను కొత్తగా వచ్చానని, ఇక్కడ వారితో సరిగ్గా పరిచయం లేదని, ప్రోటోకాల్ విషయంలో క్రింది స్థాయి సిబ్బందికి అప్పజెప్పడం వల్ల లోపం జరిగిందన్నారు. బ్యానర్లు వ్యక్తులు ఎవరో వారం రోజులలో వివరాలు సేకరించి చర్యలు తీసుకుంటామన్నారు. వైస్ చైర్ పర్సన్ కామననాగిని,కౌన్సిలర్ లు అడిదలశ్యామల,బర్రె జయరాజు తదితరులు అన్న క్యాంటీన్ ప్రారంభం రోజు జరిగిన వివాదానికి సంబంధించిన విషయాలపై మాట్లాడారు. ఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్,తదితరులు మాట్లాడారు.

తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌తో రాజనాల భేటీ

ఏలూరు,మేజర్‌న్యూస్: తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ని ఏలూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్‌తో తనకున్న చిరకాల స్నేహ బంధాన్ని ఈ సందర్భంగా రాజనాల గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్లో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో అన్ని జిల్లాల్లో ఇటీవల చంద్రబాబు ఎన్నికల్లో చేసిన సూపర్ సిక్స్ వాగ్దానాలు అమలు చేయాలని కోరుతూ ఆయా కలెక్టరేట్‌ల వద్ద నిరసన తెలిపిన విషయం రాజనాలమహేష్‌కుమార్‌గౌడ్‌తో ప్రస్తావించారు.

ఎమ్మెల్యే ధర్మరాజును కలిసిన జెడ్‌పి చైర్‌పర్సన్

ఉంగుటూరు,మేజర్‌న్యూస్: శాసనసభ్యులు పత్సమట్ల ధర్మా రాజుని మర్యాదపూర్వకంగా వారి క్యాంపు కార్యాలయంలో కలిసిన జెడ్‌పి చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్.ఈ సందర్భముగా ఉంగుటూరు నియోజకవర్గంలో ప్రజలకు కనీస మౌలిక వసతుల ఏర్పాటు చేయటకు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు ధర్మారాజు జెడ్‌పి చైర్‌పర్సన్‌ను కోరారు.ముఖ్యంగావాటర్‌వర్క్స్ పాటశాలలులకు గ్రామీణ రోడ్లు ,ఇతర అభివృద్ధి కార్యక్రమాలు జరిగేలా చూడాలని శాసనసభ్యులు కోరారు.

వసతి గృహాలను తనిఖీ చేసిన న్యాయమూర్తి విజయదుర్గ

నరసాపురం,మేజర్ న్యూస్: ఉన్నత రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపురం మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్,10వ అధనపు జిల్లా న్యాయ మూర్తి పి. విజయ దుర్గ శనివారంవలందర రేవు దగ్గర ఉన్న హాలండ్ వార్ఫ్ బాలికల వసతి గృహం, స్థానిక ఎన్. టీ.ఆర్ కాలనీ లోని బి.సి ఎస్.సి బాలికల వసతి గృహాలను తనిఖీ చేశారు.ఈతనిఖీలో భాగంగా రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశించిన వివరాలను వసతి గృహాల వార్డెన్ నుంచి, బాలికలను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహాల గదులు, వంటశాల, మరుగుదొడ్లు, మంచి నీటి సదుపాయం, మెడికల్, తదితర అంశాలు స్వయంగా పరిశీలించి తీసుకున్న వివరాలను ఉన్నత న్యాయస్థానాల కు పంపనున్నట్లు న్యాయమూర్తి పి. విజయ దుర్గ తెలిపారు. సాంఘిక సంక్షేమ శాఖవసతి గృహాల్లో సరైన వసతులు లేకపోవడం, బాత్రూం లు అపరిశుభ్రంగా ఉండడం, కనీసం కిటికీలకు దోమలు రాకుండా మెష్‌లు లేకపోవడం , డ్రైనేజ్ వ్యవస్థ లేకపోవడం వల్ల నిస్సహాయతను వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో అధనపు సివిల్ జడ్జి కె. శ్రీనివాస్, డి.ఎస్.పి మురళి కృష్ణ, నర్సాపురం పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ బి.యాదగిరి, బార్ అససియేషన్ అధ్యక్షులు చేగొండి బాలాజీ, లీగల్ సర్వీసెస్ సభ్యులు చల్లా దానయ్య నాయుడు,యర్రంశెట్టి దేవేంద్ర ఫణికర్, కె. కరుణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భీమడోలులో నూతన తహసీల్దార్ కార్యాలయం ప్రారంభం

భీమడోలు,మేజర్‌న్యూస్: నూతన మండల రెవెన్యూ (ఎంఆర్ఓ) కార్యాలయాన్ని తహసీల్దార్ బి.రమాదేవిశనివారం ప్రారంభించారు. దశాబ్దాల కాలం నుండి కొనసాగుతున్న పాత భవనం మరమ్మత్తులకు గురై ఇబ్బందికరంగా మారడంతో జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి సూచనలు మేరకు స్థానిక సచివాలయం 2 భవనంలోకి తాత్కాలిక తహసీల్దార్ కార్యాలయంగా ఏర్పాటుచేసి నేడు ప్రారంభించినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విశేష పూజలు అనంతరం రిబ్బన్ కట్ చేసి కార్యాలయ ప్రధాన ద్వారం,పలు విభాగాలను మండల రెవెన్యూ అధికారులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఐ జి.కిరణ్ కుమారి,సీనియర్ అసిస్టెంట్ ఏం.శ్రీనివాస్, మండల సర్వేయర్ ధర్మరావు,మండల వీఆర్వో అసోసియేషన్ అధ్యక్షులు శంకర్,జూనియర్ అసిస్టెంట్లు ప్రసాద్, హేమ, మండల వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

వైఎన్‌లో ఘనంగా జరిగిన స్కాలర్స్ డే

నర్సాపురం,మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వైఎన్ కళాశాలలో శనివారం ఘనంగా స్కాలర్స్‌డేను నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ జి.సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎన్ కళాశాల అంటే విద్యకు ప్రతిభకు ఆదిత్యానికి పెట్టింది పేరని, నేను ఎన్నో సందర్భాలలో ఈ విషయాన్ని చూశానని,ఈకళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు కళాశాలకు మూల స్తంభం అని, అటువంటి వ్యక్తి కళాశాలకు ఉంటే మనం ఎన్ని విజయాలనైనా,ఎంతటిప్రతిభనైనాకనబరుస్తామని, అంతటి మహోన్నత వ్యక్తిఅన్నారు. నన్నయ విశ్వవిద్యాలయ పరిధిలో సుమారు మొత్తం 400 కాలేజీలు ఉండగా, అందులో శ్రీ వైన్ కళాశాల అత్యుత్తమ కాలేజీలలో ఒకటని, అంతేకాక ఎంతో మంది మహానుభావులు చదివిన కళాశాల కాబట్టి మీరంతా ఎక్కడకి వెళ్లిన గర్వంగా మీ కళాశాల గురించి చెప్పుకోవచ్చునిఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రెటరీ కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ రావు అధ్యక్షత వహించగా,కళాశాలకోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘురామారావు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, కళాశాల డీన్ డాక్టర్ గంధం శ్రీ రామకృష్ణ,పీజీడైరెక్టర్ డాక్టర్ నిమ్మల చింతారావు తదితరులు పాల్గొనగా యాజమాన్యం తరఫున ముఖ్య అతిథిని సత్కరించారు.

స్వామివారి విశిష్టతను చాటేందుకే ఆలయాల్లో పూజలు

- ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ

ముదినేపల్లి ,మేజర్ న్యూస్ : స్వామివారి విశిష్టతను చాటి చెప్పేందుకే ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అన్నారు. తిరుపతి లడ్డు పై స్వామివారి లడ్డూను అపవిత్రం చేసినందుకు దాన్ని ప్రక్షాళన చేయాలని వైసిపి అధినేత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు ఏలూరు జిల్లా వైసిపి అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు పిలుపుమేరకు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. సింగరాయపాలెం శ్రీ వల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయం ,గురజ గ్రామంలో శ్రీ గంగ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి దేవస్థానం ,శ్రీ వేణుగోపాల స్వామివారి దేవస్థానం,శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిదేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య ,సర్పంచ్ మంచాల సరస్వతి , మండలపార్టీ అధ్యక్షులు మోట్రు ఏసుబాబు , మండల కోఆప్షన్ సభ్యులు షేక్ అల్లాబక్షు,కోమటి విష్ణు,మరీదు వసంతరావు,మేడూరివెంకటేశ్వరరావు,పుట్టి సుబ్బారావు, సాక్షి సాయి,లేళ్ల ఆంజనేయులు , రంగిశెట్టి నరసింహారావు , ముత్యాల రాంబాబు , తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్ బాబురావు వర్ధంతి, గుర్రం జాషువా జయంతి సభ

నర్సాపురం, మేజర్ న్యూస్ : ప్రముఖ కవి, రచయిత, జర్నలిస్టు ఎమ్మెస్ బాబురావు 25 వ వర్ధంతి సభ, మహాకవి గుర్రం జాషువా 129 జయంతి సభను శనివారం సన్ సైన్ స్కూల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రముఖ న్యాయవాది పండ నాగేంద్ర త్రినాథ్ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా సన్ సైన్ స్కూల్ సెక్రటరీ ఎం జయ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మెస్ బాబురావు అప్పట్లో విలువలు కలిగిన పాత్రికేయుడుగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. లౌకికవాదం, కమ్యూనిజం,ఆధునిక ఆలోచన విధానం కలిగి సమాజాభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రధాన పత్రికల్లో పనిచేసే కార్మికుల హక్కుల కోసం పోరాడారని అన్నారు. పండ నాగేంద్ర త్రినాథ్ మాట్లాడుతూ గుర్రం జాషువా రచనలు నేటి యువతకు ఆదర్శమని, ఆయన రచించిన కొన్ని పుస్తకాలను యువతరం తప్పక చదవాలనిఅన్నారు.అంబేద్కర్ ఆలోచన వేదిక కన్వీనర్ మట్ట సుధీర్ మోహన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఇటీవలగుర్రం జాషువా రచనలపై నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ పండా నాగేంద్ర త్రినాథ్, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు టిఇజ్రాయెల్,నాయుడుమారుతీ రావులను సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కృష్ణవేణి,ఉమాపతి, రౌతుల రామ్మోహన్రావు, నాగభూషణం తదితరులు పాల్గొని మాట్లాడారు.

సరిగమప సీజన్ 16ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ గ్రాండ్ లాంచ్

– ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, మీ జీ తెలుగులో!

ఏలూరు,మేజర్ న్యూస్: జీ తెలుగు ఆవిర్భావం నుంచి విలక్షణమైన ఫిక్షన్, నాన్ ఫిక్షన్ షోలు, సూపర్ హిట్ సినిమాలతో ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. వినోదాల పరంపరను కొనసాగిస్తూ జీ తెలుగు పాపులర్ షో సరిగమప సరికొత్త సీజన్తో వచ్చేస్తోంది. మట్టిలోని మాణిక్యాలను వెలికితీస్తూ అత్యంత ప్రేక్షకాదరణతో విజయవంతంగా 15 సీజన్లు పూర్తిచేసుకున్న జీ తెలుగు సరిగమప తన తదుపరి సీజన్ను ఘనంగా ప్రారంభిస్తోంది. సరిగమప సీజన్ –16 ది నెక్ట్స్ సింగింగ్ యూత్ ఐకాన్ సెప్టెంబర్ 29న, సాఎఎ 6:00 ప్రారంభం, అక్టోబర్ 6 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు మీ జీ తెలుగులో మాత్రమే! తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన గాయకులకు ప్రోత్సహించే లక్ష్యంతో డ్యాన్సింగ్, సింగింగ్ షోలతో మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తోంది జీ తెలుగు. ఇందులో భాగంగానే విజయవంతంగా 15 సీజన్లు పూర్తి చేసుకున్న సింగింగ్ షో 'స రి గ మ ప' కొత్త సీజన్ ప్రారంభం కానుంది. ఈ సీజన్లో గాయనీ గాయకులు విలేజ్ వోకల్స్, సిటీ క్లాసిక్స్, మెట్రో మెలోడీస్ అనే మూడు జట్లుగా పోటీపడతారు. ఈ జట్లకు మెంటర్లుగా రేవంత్, రమ్య బెహరా, అనుదీప్ దేవ్ నాయకత్వం వహిస్తారు. ఈ సీజన్ కు ఎనర్జిటిక్ యాంకర్ శ్రీముఖి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తుండగా, సంగీత దర్శకుడు కోటి, ప్రముఖ గాయని ఎస్పీ శైలజ, పాటల రచయిత కాసర్ల శ్యామ్ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. జీ తెలుగు చీఫ్ కంటెంట్ ఆఫీసర్ – అనురాధ గూడూరు మాట్లాడుతూ, "యువ, అసాధారణ ప్రతిభావంతులకు ఎల్లప్పుడూ లాంచ్ ప్యాడ్ గా ఉన్న జీ తెలుగు సరిగమప సీజన్ 16 ను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉంది. ఈ సీజన్లో సింగింగ్ యూత్ ఐకాన్ కోసం పోటీ జరుగుతుంది. ప్రతి సీజన్ మాదిరిగానే ఈ సీజన్లోనూ ప్రతిభావంతులైన గాయనీ గాయకులను ప్రోత్సహించడమే మా లక్ష్యం. ఇప్పటికే మనం చూసిన ఎనర్జీ, ప్యాషన్, టాలెంట్ చెప్పుకోదగ్గవి. తమ కలలను నిజం చేసుకోవడమే కాకుండా లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చే ఓ వేదికను అందించడమే మా ఉద్దేశం.ఈ సీజన్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం' అంటూ ధీమా వ్యక్తం చేశారు.

అక్రమంగా తరలిస్తున్న ఇసుక

: ట్రాక్టర్లను పట్టుకున్న రెవెన్యూ సిబ్బంది

పెదవేగి,మేజర్‌న్యూస్ : పెదవేగి మండలం లోని విజయరాయి సమీపం తమ్మిలేరు నుండి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న 5ట్రాక్టర్లను శుక్రవారం రాత్రి పెదవేగి రెవెన్యూ అధికారులు సీజ్ చేశారు. ఇసుక లోడుతో ఉన్న ట్రాక్టర్లను ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు పెదవేగి తాసిల్దార్ కార్యలయానికి తరలించామని ఇంచార్జ్ తాసిల్దార్ భ్రమరాంబ తెలిపారు.

సంఘం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు

: రెవ డా.పండు మద్దీల

ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : సంఘం ఐక్యంగా ఉంటే ఏదైనా సాధించగలమని రేవ డా పండు మద్దీల అన్నారు ముదినేపల్లి హోసన్న విశ్వాస మందిరంలో మండల పాస్టర్ల ప్రథమ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న సంఘ సభ్యులకు ఆపన్న హస్తం అందించాలన్నారు. సంఘం అధ్యక్షులు పాస్టర్ జె సుధాకర్ మాట్లాడుతూ చర్చి నిర్మాణం చేసుకుంటే 5వేలు, వైద్యానికి 3వేలు , సంఘసభ్యులు మృతి చెందితే 2వెలు , ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నవారికినిత్యవసరాలుఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పరిసర గ్రామాలలో పాస్టర్లు,సంఘస్తులు,సంఘ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు ప్రసాద్,రాజ్ కుమార్,బండి ఇమ్మానుయేలు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ స్టోర్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం,మేజర్‌న్యూస్ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో, శనివారం స్థానిక బస్ స్టాండ్ వద్ద నిర్వహించిన మెప్మా అర్బన్ స్టోర్స్ ను శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్, టిడిపి ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, బిజెపి కన్వీనర్ మేకల సతీష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతీ మహిళా స్వశక్తి తో ఆర్థికంగా ఎదగాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వాక్రా సంఘాల ద్వారాఅందించేరుణాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ద్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసిన మొదటి వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని , ఈ ప్రభుత్వంలో ద్వాక్రా సంఘాలను ఆర్థికంగా మరింత బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య, వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని, నాయకులు కోటిపల్లి వెంకటేశ్వరరావు ,జక్కం శ్రీమన్నారాయణ, వలవల నాని, కొల్లు పెద్దిరాజు, పోలిశెట్టి సాంబ, గ్రంధి నాని,యాతం మహేష్, కౌన్సిలర్ తోట అరుణ, బొమ్మిడి సూర్యకుమారి, వీర అంబటి అరుణ,సంకు భాస్కర్ నాయుడు,బోరా చిన్నాయమ్మ, శశిదేవి ద్వాక్రా సంఘాల సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలి

కైకలూరు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా దిద్దే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు, అందులో భాగంగా కైకలూరు మండలం రాచపట్నం గ్రామంలో జరిగిన గ్రామ సభలో ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమానికి మా వంతు మేము భాగస్వాములయ్యి ఇతరులకు కూడా అవగాహన కల్పించి ముఖ్యమంత్రి వెన్నంటే ఉంటామని అన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్లూరి మంగారావు,విఆర్ఓ రాజబాబు, టిడిపి గ్రామ కన్వీనర్ గొరిపర్తి నాగేంద్ర బాబు, వాసిపల్లి సతీష్ ఖన్నా, మానికొండరాజారావు, మరియు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన పలువురు నూతన అధికారులు

భీమవరం,మేజర్‌న్యూస్:ఇటీవలజరిగిన బదిలీలలో పశ్చిమగోదావరి జిల్లాకు కేటాయించిన పలువురు అధికారులు శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.శనివారం జిల్లా కలెక్టర్‌ను కలిసిన వారిలో భీమవరం ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి,డిపిఓ అనుశ్రీ,ఏపీఈపీడీసీఎల్ ఎస్.ఇ ఏ.రఘునందన బాబు,డి.ఈ వెంకటేశ్వరరావు, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి అప్పారావు, జిల్లా గనులు,భూగర్భశాఖఅధికారిరవిప్రసాద్ ఉన్నారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో వైసిపి నేతల పూజలు

పాలకొల్లు,మేజర్న్యూస్: తిరుమలపవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుఅపవిత్రం చేశారని ఆరోపిస్తు నియోజకవర్గ వైసిపి ఇంచార్జి గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో, పశ్చిమ గోదావరి జిల్లా వైసిపి పార్టీ అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు గాంధీ బొమ్మలసెంటర్లో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామివారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ పట్టణ,గ్రామ,నాయకులు ,ఆలయ చైర్మన్లు కార్యకర్తలు బూత్ కమిటీల సభ్యులు మహిళలు వివిధ హోదాల్లో కలిగిన నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భగత్ సింగ్ జయంతి

పాలకొల్లు,మేజర్న్యూస్: స్థానిక జివిఎస్‌విఆర్ ఎం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు భగత్ సింగ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్ రాయపూడి విద్యార్థులును ఉద్దేశించి మాట్లాడుతూ అతి చిన్న వయసులో ఆనాడుఅల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్ వంటి యువ కిశోరాలు దేశ కోసం ప్రాణత్యాగం చేశారనీ.ఆయన మద్దతుదారులు ఆయన్ను షహీద్ (అమరవీరుడు)గా ప్రకటించారనీ 12 ఏళ్ల వయసులోనే జలియన్ వాలాబాగ్ దారుణాలను చూసి భగత్‌సింగ్ రగిలిపోయాడు. భగత్ సింగ్ స్మారకచిహ్నం నేడు భారత స్వాతంత్ర్య సమరయోధులను గుర్తుకు తెస్తుంది,త్యాగనిరతిని ప్రదర్శించిన భగత్ సింగ్ నవతరానికి స్ఫూర్తి సందేశం అనడంలో ఏ మాత్రం సందేహం లేదు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ. భవానీ దుర్గ,త్రిమూర్తులు పాల్గొన్నారు,

వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- హాస్టల్లో ఏమైనా సమస్యలు ఉంటే భయపడకుండా మా దృష్టికి తీసుకురండి

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు నగరంలోని అమీనపేటలో గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహాన్ని,బిసి సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి శనివారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థినులతో మాట్లాడి, భోజనం నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. మీ హాస్టల్లో ఎటువంటి సౌకర్యములు లేకపోయినాభయపడకుండా తనదృష్టి తీసుకురావచ్చునని చెప్పగానే, బీసీ వసతి గృహంలో బాలికలు బాత్ రూం డోర్లు కొన్నిటికి సరిగలేవని, అలాగే వర్షం వస్తే పైనుంచి వర్షం నీరు పడుతుందనీ చెప్పారు .దీనిపై కలెక్టర్ స్పందిస్తూ త్వరగా వాటిని మరమ్మతు చేయిస్తామని చెప్పారు. పిల్లలందరినీ మీ హాస్టల్ లో మీకు ఎటువంటి సౌకర్యం కావాలని అందర్నీ అడిగి తెలుసుకున్నారు. స్వచ్ఛతే హి సేవ కార్యక్రమం నిర్వహించుకుంటున్నమని,ఈకార్యక్రమం జరుగుతున్న ప్పుడు మనం బయట పరిసరాలు పరిశుభ్రం చేస్తున్నాం, అటువంటిది మన పని మనం చేసుకోవడం తప్పేమీ కాదన్నారు. మన బాత్రూమ్స్ మనం వాడుకుంటున్నాం కాబట్టి నీళ్ళను సరిగా వినియోగించుకొని శు భ్రంగా వుంచుకోవచ్చునని ,అలాగే మీరు భోజనం చేసిన తర్వాత తిన్న ప్లేట్లు కడిగినప్పుడు అన్నం మెతుకులు ఆవాటర్‌పైప్స్‌లో అడ్డుపడిపోయి చెడు వాసన వస్తాది కాబట్టి అవన్నీ కూడా ఒక డస్ట్ బిన్‌లో వేసుకోవాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం,శుద్ధ జలం అందించాలని వార్డెన్‌కు సూచించారు. కలెక్టర్ వెంట సోషల్ వెల్ఫేర్ జాయింట్ డెరెక్టర్ జయప్రకాష్,జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్. వి.నాగరాణి,ఆర్డీవో ఎన్ఏస్ కెఖాజావలి, ఐసిడిఎస్ పిడి కె.పద్మావతి, తహసీల్దార్ శేషగిరి, డిసిపివో సూర్య చక్రవేణి, కార్పొరేషన్ డిఇ తాత తదితరులున్నారు.

మేయర్ నూర్జహాన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు జన్మదిన వేడుకలు శనివారం పవర్ పేట లోని మేయర్ క్యాంపు కార్యాలయంలో అట్టహాసంగా జరిగాయి. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) శుభాకాంక్షలు తెలియ జేశారు. జనసేన నాయకులు రెడ్డి అప్పలనాయుడు,ఏలూరు నగర పాలక సంస్థ కార్పొరేటర్లు,కో-ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ కమిషనర్ ఏ.భాను ప్రతాప్,మున్సిపల్ కార్పొరేషన్ వివిధ విభాగాల అధికారులు ,సిబ్బంది,పలువురు నగర ప్రముఖులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,యస్ యం ఆర్ పెదబాబు అభిమానులు, స్నేహితులు, ఫాలోవర్స్, నగరంలోని వివిధ వ్యాపార,వర్తక సంఘాల వారు,వార్డు సచివాలయాల సెక్రటరీలు,ఐసిడిఎస్ అంగన్వాడీ కార్యకర్తలు,మెప్మా ఆర్పీలు,సిఓలు తదితరులు పూలబొకేలు ఇచ్చి, కేకులు కట్చేసి, శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మేయర్ నూర్జహాన్ పుట్టినరోజు సందర్భంగా వీరాభిమాని స్వామి స్నేహితుల ఆధ్వర్యంలో కలపర్రు టోల్గేట్ సమీపంలో ఉన్న అనాధాశ్రమం పిల్లలు 30 మందికి దుప్పట్లు అందజేసి,భోజనాలు ఏర్పాటు చేశారు. కార్పొరేటర్లు ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో ఉన్న 4 అన్నాక్యాంటీన్లకు వచ్చిన వారికి ఉదయం పూటటిఫిన్, మధ్యాహ్నం భోజనాలను ఉచితంగా ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియచేశారు.

అథ్లెటిక్స్ పోటీలలో ప్రథమ స్థానం దక్కించుకున్న శ్రీ వెంకటేశ్వర విద్యార్థి

భీమడోలు,మేజర్న్యూస్ : భీమడోలు శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి పి.సాయిరాం ఏలూరులో నిర్వహించిన అంతర కళాశాలల జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మూడువేల మీటర్ల స్టీపిల్ ఛేజ్ పోటీలలో ప్రథమస్థానం దక్కించు కున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ . బొమ్ము రవికుమార్ తెలిపారు. అక్టోబర్ నాలుగో తేదీన రాజమండ్రిలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్టు సభ్యునిగా పోటీల్లో పాల్గొని ఉన్నారన్నారు. అంతకుముందు కళాశాలకు చెందిన ఎన్సిసి విభాగం వారు నిర్వహించిన అర్హత పోటీలలో ఎన్సిసి క్యాడెట్‌గా సైతం సాయిరాం ఎన్నికయ్యాడని కళాశాల ఎన్సిసి ఆఫీసర్ శివశంకర్ తెలిపారు. ప్రస్తుతం సాయిరాంకళాశాలలో బిఏ ప్రథమ సంవత్సరపు విద్యార్థిగా కొనసాగుతున్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సాయిరాం ను కళాశాల ప్రిన్సిపాల్, ఎన్సిసి ఆఫీసర్ తో పాటు, ఫిజికల్ డైరెక్టర్ సురేష్ అభినందించారు.

స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో ప్రత్యేక శ్రద్ధ కనపరచాలి

- జిల్లా అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి ఆదేశం

భీమవరం,మేజర్ న్యూస్ : వికసిత్ భారత్ఏ2047 స్వర్ణాంధ్ర ప్రదేశ్ కొరకు వివిధ శాఖలు డాక్యుమెంట్లను రూపొందించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వర్ణాంధ్ర ప్రదేశ్ కు జిల్లా తరఫున వివిధ శాఖలు రూపొందించే డాక్యుమెంట్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచేందుకు మనం రూపొందించే డాక్యుమెంట్ ఎంతో తోడ్పడుతుందన్నారు. విజన్ డాక్యుమెంట్ లో ప్రజలను కూడా భాగస్వాములను చేసామని, విద్యావంతులు, అనుభవజ్ఞులు తమ సలహాలు, సూచనలు అందజేయాలని కలెక్టర్ కోరారు. ఇప్పటికే వివిధ శాఖలు తయారుచేసిన డ్రాఫ్ట్ డాక్యుమెంట్లను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్షించి ఆయా శాఖలకు మార్పులు చేర్పులపై దిశానిర్దేశంచేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మోహనరావు, అన్ని శాఖల జిల్లా అధికారులుపాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

భీమవరం,మేజర్ న్యూస్: భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని వెంకటేశ్వర స్వామిని శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వారి తల్లిదండ్రులు బంధువులతో కలిసి దర్శించుకున్నారు. తొలుత వేదమంత్రాలు,మంగళ వాయిద్యాలు మధ్య జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని ఆలయ కమిటీ పాలకవర్గం అంతరాలయంలోనికి తోడ్కొని వెళ్లగా, ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆశీర్వచనం మండపంలో ఆలయ పాలకవర్గం అధ్యక్షులు జిల్లా కలెక్టర్ కు శాలువను కప్పగా, ఆలయ ప్రధాన అర్చకులు పాణింగిపల్లి శ్రీనివాసాచార్యులు వేదమంత్రాలతో ఆశీర్వచనం పలికి తీర్థ,ప్రసాదాలను అందజేశారు. నడింపల్లి బంగార్రాజు ఆలయానికి రూ.5 లక్షల విలువ కలిగిన పుంగనూరు జాతి ఆవు, దూడను బహూకరించగా,ఆవు,దూడలను ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ వాటిని ఆలయ గోశాలకు శాస్త్రోక్తంగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడింపల్లి బంగారు రాజు,దేవస్థానం అధ్యక్షులు కంతేటి వెంకటరాజు,సెక్రటరీ కుక్కల బాల, కమిటీ సభ్యులుచెరుకువాడరంగసాయి, ఎస్.రామారావు, జ్ఞానపాటి మధుసూదన్ రావు,కడలి వెంకటేశ్వరరావు, అల్లం రమేష్, ఎండిఎం కోఆర్డినేటర్ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమానికి స్పందన

భీమడోలు,మేజర్న్యూస్ : మండలంలో శనివారం నిర్వహించిన మన ఇల్లు - మన గౌరవం కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి తెలిపారు. అంబరుపేట గ్రామపంచాయతీపరిధిలో గ్రామసర్పంచి, గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్ర మాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి తొలుత మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా 21 మంది అర్హులైన లబ్ధిదారులు పూర్తిస్థాయిలో గృహ నిర్మాణాలను చేపట్టనట్లు గుర్తించారు.వారికి ఇతర శాఖల సహకారంతో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గృహాలను నిర్మించుకునే వారికి వెలుగు ద్వారా రుణ సౌకర్యం ఉన్నట్టు,రాయితీపై నిర్మాణం సామాగ్రి అందజేస్తున్నట్టు తెలియజేశారు. దీనిపై స్పందించిన 19 మంది లబ్ధిదారులు తమకు ప్రభుత్వపరంగా కేటాయించే మొత్తాలతో,ప్రభుత్వం అనుమతించిన గుత్తేదారుల సహకారంతో నిర్మాణాలు పూర్తి చేయాలని కోరారు. మరొక ఇద్దరు లబ్ధిదారులు సొంత నిధులతో నిర్మాణాలుపూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పంచాయతీవిస్తరణాధికారి ఎ.సుందరి పాల్గొన్నారు.

సబ్జెక్టుపై పూర్తి అవగాహనతో ఎక్కువ మార్కులు సాధించాలి

- విద్యార్థులకు ప్రాంతీయ ఉపాధి కల్పన అధికారి రామ మోహన్ సూచన

భీమడోలు,మేజర్న్యూస్ : విద్యార్థులు కేవలం పాస్ కావటానికి సరిపడా మార్కులతో పాస్ కావడం వల్ల ఫలితం ఉండదని,ఎక్కువ మార్కులు సాధించి సబ్జెక్టుపై పూర్తి అవగాహన కలిగి పాస్ అయితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని, ప్రాంతీయ ఉపాధి కల్పన అధికారి రామ మోహన్ రావు తెలిపారు. ఉపాధి కల్పనా కార్యాలయం, సెటిల్ సి ఇఓ ప్రభాకర్ సంయుక్త ఆధ్వర్యంలో భీమడోలు గీతాంజలి డిగ్రీ ,జూనియర్ కళాశాలలో శనివారం వ్యక్తిత్వ వికాసం, కెరియర్ డెవలప్మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి మధు భూషణ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత సౌకర్యార్థం ఇంటర్,డిగ్రీ విద్యార్హతో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని భీమడోలు గీతాంజలి విద్యాసంస్థలలో అక్టోబర్ నెలలో నిర్వహించనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న సెట్ వెల్‌సిఇఓ ప్రభాకర్, సెంట్రల్ యువజన సర్వీసుల అధికారి సత్యనారాయణ,జిల్లా కెరియర్ గైడెన్స్ సమన్వయకర్త ప్రవీణ్ కృష్ణ,కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఉదయ్ కిరణ్ ప్రసంగించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు,నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

మన ఇల్లు - మనకే గౌరవం

జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు ఎంతో అవసరమని గుర్తించిన ప్రభుత్వం మనఇల్లు-మన గౌరవం కార్యక్రమం ద్వారా ఇల్లు కట్టించే అవకాశం కల్పించడం ఆనందించదగిన విషయమని జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము పేర్కొన్నారు. శనివారం జీలుగుమిల్లిలోని సొసైటీ కార్యాలయం వద్ద మన ఇల్లు-మనగౌరవం కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పరిధిలో ఇల్లు మంజూరైన ప్రతి ఒక్కరూ తమ సొంతింటి కలను నెరవేర్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి పేదవాడు సొంత ఇంటిని నిర్మించుకొని తమ ఆత్మ గౌరవాన్ని నిలుపుకుందాం అంటూ పిలుపునిచ్చారు.

- గర్భిణీలకు సీమంతాలు -ఐసిడిఎస్ అంగన్వాడి ద్వారా మహిళలకు అందించే పౌష్టికాహారం తీసుకోవడం వలన ఆరోగ్యకరమైన బిడ్డను జన్మించేందుకు ఆనందంగా జీవించేందుకు అవకాశం ఉంటుందని అంగన్వాడీ వర్కర్స్ సూచించే విధంగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని పలువురు ప్రముఖులు సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కొప్పుల సత్యనారాయణ, జనసేన నాయకులు జువ్వాల బాబ్జి, టౌన్ అధ్యక్షులు. కోల మధు, బిజెపి మండల అధ్యక్షులు. కొండపల్లి దుర్గాప్రసాద్,టిడిపినాయకులు గద్దెసుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి గ్రామస్తులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జగదాంబ ఆలయంలో పాప ప్రక్షాళన పూజలు చేసిన వైసిపి

జీలుగుమిల్లి,మేజర్న్యూస్: తిరుమల తిరుపతి లడ్డూపై జరుగుతున్న అసత్య ప్రచారానికి పాపప్రక్షాళన జరగాలని కోరుతూ వైసిపి నాయకులు స్థానిక జగదాంబ అమ్మవారికి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. మండల వై.సి.పి అధ్యక్షులు సందా ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరుని పవిత్రతను కాపాడాలని పాప ప్రక్షాళన జరగాలని కోరారు. ఈ సందర్భంగా వై.సి.పినాయకులు మాట్లాడుతూ తిరుమల పవిత్రతను,స్వామివారి ప్రసాదంవిశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని టిటిడి పేరు ప్రఖ్యాతులను దెబ్బతీయాలని కుట్ర పన్నినట్లు ఎదవ చేశారు. శ్రీవేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను రాజకీయ దుర్బుద్ధితో కావాలని అబద్దాలాడుతూ జంతువుల కొవ్వుతో కల్తీ జరిగిన్నట్టుగా అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబునాయుడు మాట్లాడటం చూస్తుంటే హిందువులను దేవాలయాల వైపు రాకుండా చేయాలని కుట్ర జరుగుతున్నట్లు అర్థమవుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో జడ్పిటిసి మల్లం వసంతరావు,వైస్ ఎం.పి.పి సోమగాని శ్రీనివాసరావు,మాజీ సొసైటీ అధ్యక్షులు బొదా శ్రీనివాసరెడ్డి,వై.సి.పి సచివాలయ మండల కన్వీనర్ వనమా రామకృష్ణ,సున్నం సురేష్,బి.ప్రేమ్ కుమార్, తగరం రాంబాబు,గంధం బోస్,చిట్టిబొమ్మ శ్రీను,ఉప్పల రాంపండు,బోడిక భోగేశ్వరరావు, కొప్పుల సత్యనారాయణ,కుమ్మరి టోనీ,కుంజా చిన రాముడు, వంక రామకృష్ణ, మామిళ్ళ కనకరాజు,కుసుమ వెంకట్,కొప్పుల ప్రసాద్, మొగమాటం మంగరాజు,పంబి సాయి గౌతమ్,కక్కిరాల చక్రి,షామిల్ బాషా,జంగా గణపతి,హనుమకొండ రామకృష్ణ,మనికే సత్తిబాబు, వేముల వెంకటేశ్వరరావు, కూకటి జగదీష్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రేబిస్ లక్షణాలు ఉన్న వ్యక్తులు వైద్యుల పర్యవేక్షణలో ఉండాలి

భీమడోలు,మేజర్న్యూస్: రేబిస్ లక్షణాలు కనపడగానే వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొంది ఆరోగ్యవంతులుగా మారాలని భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీలత కోరారు. సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకులు డాక్టర్ ఎన్.సునీత ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ రాబిస్ దినోత్సవం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఆరోగ్య కుటుంబ సంక్షేమ కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ రాబిస్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 28వ తేదీన నిర్వహించే ప్రపంచ రెబీస్ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ఆనంద్, డాక్టర్ శ్రీలత,డాక్టర్ అశ్విని,డాక్టర్ రష్మీ,డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ కృష్ణ చైతన్య ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ, ప్రస్తుత సంవత్సరం కార్యక్రమం ధీం-2024 గా రేబిస్ హద్దులు తొలగిద్దాం నినాదంతో కొనసాగుతుందన్నారు.

పెరటికోళ్ళు యూనిట్లు పంపిణీ

అగిరిపల్లి,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన అగిరిపల్లి వెలుగు కార్యాలయ ఆవరణలో శనివారం పెరటికోళ్ళు యూనిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించినట్లు ఇంచార్జి ఎంపీడీఓ అబ్దుల్ సలామ్ తెలిపారు. ఏపీఎం బొలగాని రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో మొత్తం 130 యూనిట్లు పంపిణీ చేయడం జరిగిందని, ప్రతి యూనిట్‌లో4 పుంజులు,8 పెట్టలు మొత్తం 12 కోళ్ళు ఇవ్వడం జరుగిందని తెలిపారు.లబ్దిదారులకు ప్రతి కోళ్ల యూనిట్‌తో పాటుఒకమెడికల్‌కిట్‌కూడాపంపిణీ చేసిన్నట్లు, మండలంలో మొత్తం 5 పాయింట్ లలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగిందని అన్నారు.ఈ పంపిణీ కార్యక్రమంలో అగిరిపల్లి గ్రామ సర్పంచ్ చౌటపల్లి లక్ష్మివిక్టర్ బాబు,మండల వ్యవసాయ అధికారి పలగాని చెన్నారావు,నూజివీడు నియోజకవర్గ టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు అరేపల్లి శ్రీనివాసరావు, అగిరిపల్లి గ్రామ టీడీపీ టౌన్ అధ్యక్షులు పామర్థి నరసింహరావు, మాజీ ఎంపీటీసీ ముల్లంగి శ్రావణ్, సీసీలు వెంకటరత్నం,లక్ష్మి, అరుణకుమారి, భాగ్యలక్ష్మి, సిబ్బంది రాంబాబు, అన్ని గ్రామాల విఓఎలు,ప్రజాప్రతినిధులు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బధిరుల దినోత్సవ వేడుకలు

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరు దొండపాడు నందు గల పరివర్తన్ బధిరుల పాఠశాలలో సక్షమ్ భారత్ అఖిలా భారత సంస్థ ఆధ్వర్యంలో అంతర్జా తీయ బధిరుల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా సక్షమ్ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ మోహన్ పాల్గొన్నారు. మొదటిగా కృష్ణ మోహన్ కేక్ కట్ చేసి బధిరులకు శుభాకాంక్షలు తెలియచేసారు. అనంతరంమాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ ఆఖరి ఆదివారం అంతర్జాతీయ బధిరుల దినోత్సవాన్ని జరుపు కుంటున్నాము అని అన్నారు అలాగే పరివర్తన్ సంస్థ వారు గత 25 సంవత్సరములుగా ఎంతో మంది దివ్యాంగులకు విద్యను అందించి వారికి ఒక చక్కటి జీవితాన్ని అందించిన సంస్థ నిర్వహకులకు దన్యవాదాలు తెలియజేస్తునము అని అన్నారు. పరివర్తన్ పాఠశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ సంవత్సరం అంతర్జాతీయ బధిరుల దినోత్సవం7వవార్షికోత్సవాన్ని జరుపు కుంటుంది. బధిరులు (చెవిటివారు) కూడా అన్ని విషయాలూ తెలుసుకోవాలి. అది వారి హక్కు అంటూ ఐక్యరాజ్యసమితి సంకేత భాషలను ప్రోత్సహిస్తోందన్నారు .ప్రపంచవ్యాప్తంగా 7 కోట్ల మందికిపైగా బధిరులు ఉన్నారని అన్నారు.